మహాలక్ష్మిదేవీగా దర్శనమిచ్చిన అమ్మవారు

తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శరన్నవరాత్రి సందర్భంగ శ్రీలక్ష్మీదేవిగ దర్శనం ఇచ్చిన అమ్మవారి దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త

తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శరన్నవరాత్రి సందర్భంగ అమ్మవారు శ్రీలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. గురువారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శరన్నవరాత్రి సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారిని శ్రీమహాలక్ష్మిదేవీగ అలంకరణతో భక్తులకు దర్శనం ఇవ్వటం జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కుంకుమార్చన పూజలు చేశారు. ఈ శరన్నవరాత్రి ఉత్సవాల్లో మండల భక్తులతో పాటు నగరంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి : డిఎస్పి

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి కరుణసాగర్‌రెడ్డి

దోమ.అక్టోబర్ 19 ప్రభాతవార్త : వచ్చే నెల 30 జరిగే అస్లెంబ్లి ఎన్నికలను ప్రశాంతవాతవరణంలో జరుపుకోవాలని పర్గి డిఎస్పి కరుణ సాగర్‌రెడ్డి అన్నారు.గరువారం నాడు దోమ పోలిస్‌స్టేషన్ ఆవరణలో మండలములోని వివద పార్టీల నాయకులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అవగాహనంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబందనలు ఉల్లంగించి ప్రవర్తించరాదని తెలియజేశారు. పోలింగ్ బూత్‌లలో ఎలాంటి అల్లర్లు జరుగకుండా ఎజంట్లను నియమించాలని సూచించారు.ఇతరులను,ఇతర పార్టీలను కించపరుచేవిదంగా ఉండరాదని అన్నిపార్టీల నాయకులు గుర్తంచుకోవాలని అన్నారు. ఎన్నికల్లో విదులు నిర్వహించే అదికారులకు సహకరించి సజావుగా ఎన్నికల్లో పాల్గోనాలని తెలిపారు.పర్గి సిఐ వెంకటరామయ్య మాట్లాడుతూ పోలింగ్ భూత్‌లకు ఓట్లు వేసెందుకు వచ్చిన వృద్దులు, వికలాంగులకు,ప్రజలకు అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు సహకరించి ఓట్లు వెయించుకోవాలని అన్నారు.పార్టీల మీటింగులు,ర్యాలీలు బహిర్గతంగాచెపట్టరాదని,ఎన్నికల నిబందనలు ఉల్లంగించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో దోమ ఎస్ఐరవిగౌడ్,దోమ పోలిసు సిబ్బంది,వివిద పార్టీల నాయకులు పాల్గోన్నారు.

ఢోకా లేదనుకున్న మంత్రి డీలా

★ మేడ్చల్‌లో బీఆర్ఎస్‌కు గట్టి షాక్ ★ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సవాల హేల

రేవంత్‌రెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్‌లో చేరిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త ః అధికార పార్టీ అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి ఢోకా లేదని ముఖ్యంగా తన ఇమేజ్ ముందు కాంగ్రెస్ పార్టీ గాలికి కొట్టుకుపోతుందని కలలుగంటున్న మంత్రి మల్లారెడ్డికి దిమ్మదిరిగే ఎదురుదెబ్బ తగిలిందని పలువురు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ కీలక నాయకుడు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో పాటు ఆయన తనయుడు మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టి శ్రేణులు ఆనంద డోలికల్లో మునిగి తేలుతున్నారు. మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ రేసులో ఉండి బంగపడ్డ హరివర్ధన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారనే ఉహగానాలు గత రెండు రోజులుగా వినిపించినా ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్నారనే వదంతులు వచ్చినా ఆయన పార్టీ మారకపోగా అతి కీలకమైన ముఖ్యనాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడంతో అసలు కథ మొదలైంది. మేడ్చల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించిన రోజే బీఆర్ఎస్ పార్టీకి చెందినమాజీ ఎమ్మెల్యేతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ పార్టీ వీడడం మంత్రి మల్లారెడ్డి చేతగాని తనమని స్వంత పార్టీ నాయకులే గుసగులాడుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పార్టీ వీడటంతో ఆయనకు నియోజకవర్గ వ్యాప్తంగా అనుచర వర్గం ఉండటంతో కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరనుందని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చలు కొనసాగుతున్నాయి. ఆయన పార్టీ వీడినందుకే బుధవారం సీఎం కేసీఆర్ పాల్గొన్న ప్రజా ఆశీర్వాద సభకు చాలా మంది బీఆర్ఎస్ నాయకులు హాజరుకాలేక పోయారని చర్చించుకుంటున్నారు. సుధీర్‌రెడ్డి చేరికతో ఇది ఆగదని, ఎన్నికల సమయానికి మరింత మంది కాంగ్రెస్‌లో చేరికలు జరుగుతాయనె వాదనలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఆయన వెంట ఎవరు వెళ్లినా, వెళ్లకున్నా లోలోపల మాత్రం బీఆర్ఎస్ వర్గీయులు సైతం ఆయనవైపే వత్తాసు పలికే అవకాశాలు అధికంగా ఉన్నాయనె భావన నాయకుల్లో వ్యక్తం అవుతున్నది.

రేవంత్‌రెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్‌లో చేరిన మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

కొత్తూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కౌన్సిలర్లు

కొత్తూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను 9రోజులు వివిధ రకాలైన అలంకరణలతో ఆడపడుచులు బతుకమ్మలను తయారు చేసి పూజిస్తారు. అందులో భాగంగా ఈనెల అమావాస్య రోజు ప్రారంభమైన బతుకమ్మ సంబురాలు కొత్తూర్ పురపాలికలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాల్లో కౌన్సిలర్లు వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్, జాండగూడెం అనితశ్రీనివాస్‌గౌడ్ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ సాంప్రదాయం ప్రకారం 9రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ పండుగలో మొదటిరోజు ఎంగిలిపువ్వు బతుకమ్మ, చివరి రోజు సద్దుల బతుకమ్మ అని ఈరోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి అమ్మగారింటికి చేరుకుని రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి పండుగను జరుపుకుంటారని,ఈ తొమ్మిది రోజుల్లో ప్రతి రోజు బతుకమ్మలు చేసి ప్రతి సాయంత్రం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆట పాటలు ఆడిన తర్వాత దగ్గరలో ఉన్న జలాలల్లో నిమజ్జనం చేస్తారన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయ పనులు త్వరగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ భారతి హోళికేరి, తదితరులు.

మహేశ్వరం, అక్టోబర్ 19(ప్రభాతవార్త) : పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హోళికేరి సంబంధిత అదికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ పరిదిలోని దేవేందర్ నగర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, తుక్కుగూడ జిల్లా పరిషత్ హై స్కూల్(బాలికల), రావిర్యాల జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలుర, బాలికల)లలో ఏర్పాటు చేసిన 10 పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి ఏర్పాట్లపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన పనులు పరిశీలించి, మిగిలి ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, ఎలక్ట్రిసిటీ, ఫర్నిచర్, టాయిలెట్స్, షామియాన మౌళిక వసతులు కల్పించాలని, వికలాంగుల కొరకు ర్యాంప్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆర్డీవో సూరజ్, సంబందిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ : రుద్రమదేవి

నందివనపర్తిలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆట పాట ఆడుతున్న రుద్రమదేవి

కార్యక్రమంలో మాట్లాడుతున్న రుద్రమదేవి

యాచారం, అక్టోబర్ 19 ప్రభాతవార్త మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని జ్ఞానసరస్వతి దేవిని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఐదవ రోజు గురువారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శృతిలయ కళాబృందం ఆధ్వర్యంలో సామూహిక బతుకమ్మ కార్యక్రమాలను నిర్వహించారు. నందినాథ క్షేత్రం, పరిసర ప్రాంతాల నుండి సుమారు 1000 మంది మహిళలతో సామూహిక బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ పోరుబిడ్డ గడ్డం రాణిరుద్రమ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడిపాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1000 సంవత్సరాల నుండి మనం బతుకమ్మ పండుగ నిర్వహించుకుంటున్నామని, ప్రస్తుత పరిస్థితుల్లో మనం మన బతుకమ్మ పండుగను బతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బతుకమ్మ అంటే ప్రకృతిని పూజించడం, మంచైనా చెడైనా అందరం కలిసి నిర్వహించుకోవడమన్నారు. బతుకమ్మ అంటే మన బతుకు చిత్రమన్నారు. మన బతుకులు మన జీవిత చరిత్ర మన తెలంగాణ సంస్కృతి అన్నారు. ఆలయ ఫౌండర్ సదా వెంకట్ మాట్లాడుతూ ఒకప్పుడు మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగిన బతుకమ్మ ఇప్పుడు డిజె డ్యాన్సులకు సంతరించుకున్నాయని, ఇది మారాలనే ఆశయంతో ఆచరణ చూపాలని ఏ తారతమ్యం లేకుండా అన్ని వర్గాల వారిని ఇందులో భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో దేవాలయం కేంద్రంగా ఊరి పండుగగా బతుకమ్మ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అచ్చమైన బతుకమ్మ పాటలతో ఇక్కడ నిర్వహించిన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్, సేవా సమితి సభ్యులు రాఘవేందర్‌శర్మ, శివకుమార్, నిఖిల్, జలంధర్, మూడెడ్ల వెంకట్‌రెడ్డి, నరెడ్ల వెంకట్‌రెడ్డి, కొండూరు అంజయ్య, రామనాథం, జలంధర్‌రెడ్డి, యువజన మండలి సభ్యులు సామ సంతోష్, రాయికంటి విజయ్‌కుమార్, ఒంగూరు సాయి, బర్ల గణేష్, వంశీ, సురేష్, సిద్దు, నవీన్, నాగరాజు, సాయికిరణ్, మాతృమండలి ముఖ్యులు రుద్రమ్మ, దీపిక, అనురాధ, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి, జోగిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలి

హకీంపేట్‌లోని క్రీడా పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగిన దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త

క్రీడారంగంలో ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని స్పోర్ట్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజశేఖర్ సూచించారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ గ్రౌండ్‌లో మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అండర్ 14,16,18,20 బాలబాలికలకు పరుగుపందెం, జంప్, అండ్ త్రోవింగ్ పోటీలకు జిల్లా నుంచి పలు ప్రాంతాల నుంచి ఈ పోటీల్లో బాలబాలికలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న బాలబాలికలు తమ ప్రతిభను చాటారు. జిల్లా బాధ్యులు ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 25,26తేదీలలో సూర్యాపేట్‌లో జరిగే 10వ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్‌పోటీలలో పాల్గొనే మేడ్చల్ జిల్లా టీమ్‌ను ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. ఉత్తమ ప్రతిభ చాటిన 30మందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు కేంద్ర స్పూర్తితో ,కోచర్స్ సూచనలతో ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొననున్న మేడ్చల్ జిల్లా టీమ్ రాష్ట్ర,జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ శేఖర్‌రావు, అశోక్, మెంబర్స్ ప్రశాంత్, పిఇటిలు సునీల్, రవి, సురేందర్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ భారతి హోళికేరి

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ భారతి హోళికేరి

మహేశ్వరం, అక్టోబర్ 19(ప్రభాతవార్త) : పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగుల కొరకు ర్యాంపు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలను, శివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట రాజేందర్‌నగర్ ఏఈఆర్ఓ, తహసీల్దార్, ఏసిపి, సంబందిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో వీర్లపల్లి శంకర్ ప్రార్థనలు

-తెల్లవారుజామున పార్టీ శ్రేణులతో కలిసి జెపి దర్గాలో పర్యటన

-కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు

ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న వీర్లపల్లి శంకర్

కొత్తూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో హజరత్ జహంగీర్ పీర్ దర్గాను గురువారం తెల్లవారు జామున షాద్‌నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ దర్శించుకున్నారు. ఈసందర్భంగా హజరత్ జహంగీర్ బాబా బురన్ బాబాలకు తమ మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారు జామున 5:30గంటల సమయంలో బాబాను దర్శించుకుని కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలన్నారు. దర్గా పర్యటన సందర్భంగా వీర్లపల్లి శంకర్ పలువురు గిరిజనులను ప్రత్యేకంగా కలుసుకున్నారు. గిరిజనుల ఇంట్లో అల్పాహారం తీసుకున్నారు. కొత్తూర్ మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, జిల్లా చైర్మెన్ ఆగిరి రవికుమార్‌గుప్తా, గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్, కోరని గణేష్ తదితరుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 50మంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారందరికి వీర్లపల్లి శంకర్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మహిళలు పెద్ద ఎత్తున్న కృషి చేయాలని,కాంగ్రెస్ హయంలోని మైనార్టీలకు సంక్షేమాభివృద్ధి జరుగుతుందన్నారు. తనపై విశ్వాసం ఉంచాలని కోరారు. ఈకార్యక్రమంలో తిరుపతిరెడ్డి, బాబార్‌ఖాన్. ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, నందిగామ ఎంపీటీసీ కుమార్‌గౌడ్, రవి, అర్జున్, లక్ష్మణ్, శ్రీనాథ్, బుచ్చన్న, మంకాల శ్రీశైలం, ఆశోక్, శ్రీహరిగౌడ్, శ్రీనునాయక్, రూప్‌సింగ్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

మహేశ్వరం, అక్టోబర్ 19(ప్రభాతవార్త) : మహేశ్వరం నియోజకవర్గంలోని హెడ్ క్వార్టర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్, మాజీ ఎంపిటిసి లాజర్, అల్లే కుమార్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బడంగ్పేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహరెడ్డి దంపతులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివ, మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు రాజునాయక్, ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు నారాయణ, కృష్ణనాయక్, మంత్రి అంజయ్య, సత్యనారాయణరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, పాండు, అంజయ్య, భిక్షపతి, ప్రవీన్‌కుమార్, రవి, షఫి, సెవ్య నాయక్, సంగారెడ్డి, శివ యాదవ్, తిరుపతయ్య, ఎండీ ఇర్షద్, సాబీర్ జంగయ్య, బిద్య నాయక్, నవీన్, శంకర్,గోపాల్, దర్శన్, కార్తీక్, కృష్ణ, జంగయ్య, ప్రశాంత్, కుశలయ్య, సిద్దులు, రాజు, మోహన్, దర్శన్, శ్రీశైలం, చంద్రయ్య, దానయ్య, బాలయ్య, సుదాకర్, యాదయ్య, దేవేందర్, సంజీవ, ఎస్.కన్నయ్య, వినయ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పారిజాతం నరసింహారెడ్డి.

ఏరులై పారుతున్న మద్యం

- బెల్టు షాపులకు ఎన్నికల కోడ్ వర్తించదా..?
- గ్రామాలల్లో విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వహణ
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- ఎన్నికల వేళ ప్రజలపై మద్యం ప్రభావం

బషీరాబాద్,అక్టోబర్ 19,ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ గ్రామాలల్లో బెల్టు షాపులు యధావిధిగా కొనసాగుతున్నాయి.బషీరాబాద్ మండల పరిధిలోని 36 గ్రామపంచాయతీలతో పాటు అనుబంధ గ్రామాలల్లో సైతం మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి.అనుబంధ గ్రామాలల్లో 2నుండి 3గొలుసు దుకాణాలు ఉండగా, పెద్ద గ్రామపంచాయతీలలో 5నుండి 10కి పైగా గొలుసు దుకాణాలు దర్శనం ఇస్తున్నాయి.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో బషీరాబాద్ పోలీసులు తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నారు.మద్యం విక్రయాలపై సంబంధిత అధికారులు చోద్యం చూస్తూ ఉండిపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గొలుసు దుకాణాలలో మద్యం విక్రయాలను నివారించకపోతే ఎన్నికల వేళ మరికొంత మంది యువత ఈ వ్యసనానికి బానిసలు అయ్యే అవకాశాలు లేకపోలేదు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

- గ్యారెంటీ పథకాతో కాంగ్రెస్ ఘన విజయం ఖాయం
- కాంగ్రెస్ నాయకులు బుయ్యని మనోహర్‌రెడ్డి

కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను వివరిస్తున్న మనోహర్‌రెడ్డి

తాండూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకులు, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో వచ్చే ఎన్నికల్లో ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గురువారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 1,2,3వ వార్డులలో కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై కాంగ్రెస్ నాయకులు, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజలకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమి లేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ప్రజలు విసుగెత్తిపోయారని అన్నారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లలితా త్రిపురసుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి

అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భక్తులు

యాచారం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

యాచారం మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామానికి చెందిన వ్యాపారస్తులు వీసంశెట్టి రాజయ్యగుప్తా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దుర్గాదేవి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు లలితా త్రిపురసుందరి దేవి అలంకార ంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయ కులు వీసంశెట్టి సంతోష్ గుప్తా, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పెద్దల సమక్షంలో ప్రేమ పెళ్లి

శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త

మజీద్‌పూర్-ఘణపూర్ గ్రామాల మధ్య గల శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆలయంలో పెద్దల సమక్షంలో ఓ ప్రేమ జంటకు వివాహం జరిగింది. గురువారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన పెద్దల సమక్షంలో సరిత-సుధాకర్‌ల ప్రేమవివాహం గ్రామ పెద్దలు నిర్వహించారు. సరిత, సుధాకర్‌లు ఇరువురు ప్రేమించుకోవటం జరిగిందని, ఇరు వర్గాల వారిని మాట్లాడి సర్దిచెప్పి దేవాలయంలో ప్రేమ వివాహం వారు చేసుకోవటం జరిగిందని గ్రామ పెద్దలు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కుల పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం జరిగినట్లు ఆ గ్రామ పెద్దలు తెలిపారు. దీనిలో ఆయనతో పాటు కుల పెద్దలు కబిరా,లచ్చిరామ్, భాస్కర్, రూప్‌సింగ్, మంగ్యా పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు చేసిన శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి అక్టోబర్19,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని మాధాయపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా నిర్వహించిన యజ్ఞ కార్యక్రమాలో పాల్గొన్న అమ్మ వారికి ప్రత్యేక పూజులు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,నాయకులు దశరథం,విజయ్ కుమార్,గోవర్ధన్‌గౌడ్,శేఖర్ రాజు గుప్తా,సుధాకర్,మాధవులు, రామ స్వామి,సత్యం,శ్రీను,చెన్నయ్య,ప్రహ్లాద్‌గౌడ్,శ్రీశైలం,నరేందర్ పాల్గొన్నారు.

నేడు ఘట్‌కేసర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు



ఘట్‌కేసర్ గురుకుల్ మైదానంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్‌లో శుక్రవారం సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నారు. జనచైతన్యసేవా సమితి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. జనచైతన్య సేవాసమితి ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ఈనెల 24న గురుకుల్ మైదానంలో రావణ దహనం, అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ తెలిపారు. గురుకుల్ మైదానం జేసీబీతో చదును చేయించి లవసరమైన లైటింగ్, బతుకమ్మ నిమజ్జనానికి గుంతను ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, జనచైతన్యసేవాసమితి కార్యదర్శి సారశ్రీనివాస్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరాత్రి సురేశ్, సభ్యులు రాంచందర్, సంతోష్, శివకుమార్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అద్రాస్‌పల్లిలో గంజాయి పట్టివేత

శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ నేపథ్యంలో అద్రాస్‌పల్లి గ్రామంలో వాహనాలను పోలీసులు తనిఖీలు చేస్తుండగ ఓ బైక్ మీద వెళ్తున్న వ్యక్తి వద్ద గంజాయిని పట్టుకున్నట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. గురువారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండల అద్రాస్‌పల్లి గ్రామంలో పోలీస్ ఎస్ఐ మునీందర్, సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగ తీగుల రామకృష్ణ అనే వ్యక్తి బైక్‌పై ఒక సంచిని పెట్టుకుని రాగ అట్టి వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా ఆ సంచిలో ఆకుపచ్చవి, ఎండినవి ఆకులు కల్గి ఉన్నట్లు వీటి గురించి అడుగ గంజాయి అని తెలిపినట్లు, పంచల సమక్షంలో అతని నుంచి ఆ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంలో శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

హుస్నాబాద్,అక్టోబరు19,ప్రభాతవార్త : పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టతో పాటు ఆరెపల్లిలోని బతుకమ్మ చెరువు కట్టపై జరుగుతున్న బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను గురువారం రోజున మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే 22వ తేదీన బతుకమ్మ,23న జరిగే దసర పండగ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రజలంతా సంతోషంగా పండగ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు పున్న లావణ్యసది,బొల్లి కల్పనశ్రీనివాస్,మ్యాదరబోయిన వేణుయాదవ్,మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న,కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి,యండి అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతమైన పండుగ సంబరాలు జరుపుకోవాలి

శామిర్‌పేట అక్టోబర్19,ప్రభాతవార్త : వైవిద్యమయంగా 2.8 బిలియన్ యుఎస్ డాలర్ల సికె బిర్లా గ్రూప్ యొక్క భాగంగా ఉన్న ఓరియెంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్. దీపావళి యొక్క ప్రకంపనాత్మక సాంప్రదాయాలు మరియు వైభవోపేతమైన పండుగ సంబరాలచే స్ఫూర్తిని పొందిన తన పండుగ లైట్ల యొక్క జాయ్‌లైట్ శ్రేణిని పరిచయం చేస్తోంది.ఓరియెంట్ జాయ్‌లైట్ పండుగ లైట్లు,ఏ చోటుకైనా ప్రకాశించే వెలుగు వేడుక యొక్క స్పర్శతో మంత్రముగ్ధులను చేసేలా రూపొందించబంది.వేడుకలకు కచ్చితమైన వెలుగుజిలుగులను జోడిస్తూ ఆధునిక స్పర్శతో సాంప్రదాయకమైన పండు గతత్వాన్ని సంతరింపజేసుకొని ఉంది.

దుబ్బాక ప్రజలు మరోసారి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే రఘునందన్‌రావు

రాయపోల్,అక్టోబర్19 ప్రభాతవార్త : దుబ్బాక ఎమ్మెల్యేగా తనని మరోసారి ఎమ్మెల్యేగా ఆశ్వీరదించాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. గురువారం రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్, ముంగాజిపల్లి, అంకిరె డ్డిపల్లి,వీరానగర్ గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు రుణ మాఫీ చేస్తానని సగం మంది రైతులకు కూడ రుణ మాఫి చేయాలేదని అన్నారు. దళితులందరికి దళిత బంధు, బీసీలకు బీసి బంధు, ఇళ్లులేని వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న కేసిఆర్ అధికారంలోకి రాగానే తన ఇంట్లో వారందరికి ఉద్యోగాలు ఇచ్చాడు కాని, చదువుకున్న విద్యార్థులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు.ఆయా గ్రామాల సర్పంచ్‌లు సమస్యలు ఉన్నాయని చెప్పాగానే పార్టీలకు సం బంధం లేకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేసానని అన్నారు. ముంగాజిపల్లిలో బతుకమ్మ పండుగా వస్తే తమ గ్రామ చెరువులో చీకట్లో బతుకమ్మలు వేయలంటే మహిళలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ తెలుపగానే 12 విద్యుత్ స్థంభాలతో పాటు విద్యుత్ దీపాలను అందజేసామన్నారు.గత ఉప ఉన్నికల్లో తనని దుబ్బాక ప్రజలు గెలిపిస్తే రెండున్నర ఎళ్లల్లో తన నిధులతో యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించానని అన్నారు. ఉద్యోగాల కోసం విద్యార్థులకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసామన్నారు. అలాగే ప్రతి గ్రామంలో హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసామన్నారు. దుబ్బాకలో జాబ్ మేళా నిర్వహించి చదువుకున్న విద్యార్థులకుఉద్యోగాలు ఇప్పించానని అన్నారు.అలాగే అసెంబ్లీలో దుబ్బాక నియోజకవర్గ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్చించానని అన్నారు. ఆనంతరం వివిధ గ్రామాలకు చెందిన పలువురు బిజెపిలో చేరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వెంకట్‌గౌడ్,వైస్ ఎంపీపీ రాజిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్‌గౌడ్,జిల్లా ఎస్సీమోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి,ఎన్నికల ప్రచార కార్యదర్శి రవీందర్‌రెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి రాంచంద్రం, మన్నె ఆంజనేయులు, మాజి వైస్ ఎంపీపీ తలారి నర్సింలు,సత్యపాల్‌రెడ్డి,సీనియర్ నాయకులు రాజాగౌడ్, నీలస్వామి,ఉప సర్పంచ్ తూర్పు లక్ష్మణ్, క్రిష్ణ, ఉప్పరి రాజు,స్వామి,నర్సింలు, వెంకట్‌గౌడ్ రాజుగౌడ్, సుకేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డప్పు కొడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

అటవీ శాఖ సిబ్బంది స్వాధీనం చేసుకున్న టేకు దుంగలు

లక్ష 20 వేల రూపాయల విలువ చేసే టేకు దుంగల పట్టివేత

పెద్దశంకరంపేట, అక్టోబర్19 ప్రభాతవార్త: పాపన్నపేట మండల పరిధిలోని అబులాపూర్ గ్రామంలోని చాలలి నర్సయ్య తన పొలం వద్ద పర్మిషన్ లేకుండా దాదాపు లక్ష 20 వేల రూపాయల విలు వేసే 20 టేకు దుంగలను గురువారం సాయంత్రం పట్టుకున్నట్లు డిప్యూటీ రేంజ్ అటవీ శాఖ అధికారి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. చాకలి నర్సయ్య తన పొలం వద్ద పర్మిషన్ లేకుండా 20 టేకు దుంగలు నరికి తన ఇంటికి తరలిస్తున్న క్రమంలో గ్రామస్థులు సమాచారం అందించడంతో అటవీ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి 20 టేకు దుంగలను స్వాధీనం చేసుకుని పెద్దశంకరంపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన వివరించారు. ఫారెస్ట్ బీట్ అధికారులు ప్రవీణ్, రమేష్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం.. మానసిక ఉల్లాసం

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

కొల్చారం, అక్టోబర్19 ప్రభాతవార్త: క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని బీఆర్ఎస్ పార్టీ కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, కొనాపూర్ సర్పంచి రమేష్, రంగంపేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, ఉప సర్పంచి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భాగయ్యలు అన్నారు. గురువారం కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో కబడ్డీ సీజన్ 2 పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, మోత్కు మల్లేశంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోనాపూర్ సంతోష్‌రావు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్‌రావు, మల్లేశంలు మాట్లాడుతూ గ్రామ సర్పంచి రమేష్, ఉప సర్పంచి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భాగయ్యల సౌజన్యంతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విజేత జట్టుకు రూ.10 వేల నగదు, ద్వితీయ విజేత జట్టుకు రూ.7 వేల 500 నగదు, తృతీయ విజేత జట్టుకు 5 వేల నగదు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సంగాయిపేటలో... కొల్చారం మండలం సంగాయిపేటలో నిర్వహిస్తున్న సంగాయిపేట ప్రీమియర్ లీగ్‌లో రాష్ట్ర బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి పాల్గొని టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, సంగాయిపేట శక్తి కేంద్రం ఇంచార్జి తుంగని యేసురాజు, గ్రామ బూత్ అధ్యక్షులు నవీన్, నందు, సంగాయిపేట గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సర్వేయర్ రియల్ వ్యాపారుల ఏజెంట్ గీత,నాగమణి

బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న పేద మహిళలు

మెదక్ అర్బన్, అక్టోబర్19 ప్రభాతవార్త: జిల్లా కేంద్రం మెదక్‌లోని హమాలీ కాలనీ భగత్‌సింగ్ నగర్‌లో ఈ నెల 9వ తేదీన పేదల గుడిసెలపై దాడి చేసి కూల్చివేసిన గుడిసెల వద్ద గురువారం పేద మహిళలు బతుకమ్మలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా కన్వీనర్ గీత, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘం జిల్లా కన్వీనర్ నాగమణిలు మాట్లాడుతూ పేదల గుడిసెలు కూల్చడం దారుణమన్నారు. మున్సిపల్ సర్వేయర్, కమీషనర్‌లు రియల్ వ్యాపారులకు ఏజెంట్లుగా మారారని అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ వెంచర్లు వేస్తున్నా పట్టించుకోని మున్సిపల్ అధికారులు పేదలు హమాలీ కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న వారిపై దౌర్జన్యానికి పాల్పడి గుడిసెలు కూల్చారని అన్నారు. 1992, 2006లలో పట్టాలు ఇచ్చినప్పటికీ అప్పటి ప్రభుత్వాలు పోజిషన్ చూపకుంగా కాలయాపన చేశాయని ఆవేనద వ్యక్తం చేశారు. రియల్ వ్యాపారులతోకు మ్మక్కై పేదలపై దాడి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా మున్సిపల్ లేఅవుట్ ప్రకారం, చట్టాల ప్రకారం పొజిషన్ చూపించి పట్టాలు ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు ఇవ్వాలన్నారు. పట్టాలు లేని వారికి 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చే వరకు భూమిని వదిలేది లేదని, ప్రాణాలు పోయినా ఇక్కడే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు రామవ్వ, కమల, యాదమ్మ, అంజమ్మ, రాజమణి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మహిళ మృతి

మిరుదొడ్డి, అక్టోబర్ 19, ప్రభాతవార్త : చెరువు మెట్లపై బట్టలు ఉతుకుతూ ప్రమాదవశాత్తు కాలు జారీ నీటిలో పడి మహిళ మృతి చెందిన సంఘటన భూంపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోనిఇ చిన్ననిజాంపేటలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి చిన్ననిజాంపేటకు చెందిన షేర్ల కనకవ్వ(45) బీడీలు చేస్తూ గత కొద్ది రోజులుగా భర్త కనకయ్యకు దూరంగా ఉంటూ అమ్మగారి గ్రామం చిన్ననిజాంపేటలో ఉంటుంది. బుధవారం అదే గ్రామంలోని చాకలివానికుంటలో చెరువు మెట్లపై బట్టలు ఉతుకుతూ కనిపించిందని స్థానికులు తెలిపారు. గురువారం కనకవ్వ శవమై తేలడంతో స్థానికులు కుటుంబీకులకు సమాచారం అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

ప్రజాక్షేత్రంలో పద్మ ఓటమి తప్పదు : మైనంపల్లి రోహిత్

హవేలీ ఘణపూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వానికి పదేండ్లు సమయం ఇచ్చినా... మెదక్‌నియోజక వర్గంకు ఒరగబెట్టింది ఏమి లేదని, నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఎకరం నుండి వేల ఎకరాలకు ఎలా అభివృద్ధి చెందారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆరోపించారు. గురువారం ఆయన సమక్షంలో హవేళి ఘణపూర్ మండలం నాగ్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మెన్ టి. మాణిక్యం, వారి కుమారుడు సంపత్‌లు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా కురుక్షేత్రంలో పద్మాదేవేందర్‌రెడ్డికి ఓటమి కావడం ఖాయం అని అన్నారు. నిరంకుశత్వ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, ప్రజలంతా కాంగ్రెస్ వైపే మొగ్గుచూపుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం....ః

మెదక్ నియోజకవర్గంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మెదక్ పట్టణం పిల్లికోట్టాల్ సమీపంలో గురువారం ఎంఎస్ఎస్ఓ చైర్మెన్ డా. మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. హైటెక్ పంతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి దేనిలో ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్, యువ న్యాయవాది జీవన్‌రావు, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, అహ్మద్, తాహేర్‌లతో పాటు నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి కిసాన్ నేత సిద్దరాములు

బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న బిజెపి నేత

రామాయంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త ః ఈరోజు రామాయంపేట భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో బీజేపీ పార్టీ కిసాన్ సెల్ రామాయంపేట పట్టణ అధ్యక్షులు బైరం సిద్దరాములు భరత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి దేవేందర్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, ఏఎంసి మాజీ చైర్మెన్ సరాఫ యాదగిరి, పార్టీ పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు, కౌన్సిలర్ దేమే యాదగిరి, నాయకుల కొండల్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత మండపాలను దర్శించి పూజలు చేసిన ఎమ్మెల్యే

రామాయంపేట పట్టణంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త ః రామాయంపేట పట్టణంలో గురువారం నాడు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పర్యటించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి స్కూటీ నడిపించారు. ఈసందర్భంగా ఆమె దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామాయంపేటలో ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే ఉన్న మహిళలతో బతుకమ్మ ఆటలు ఆడారు. శ్రీ మల్లికార్జున దుర్గా నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దేవినవరాత్రి ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పట్టణ పార్టీ అధ్యక్షులు గజవాడ నాగరాజు, కౌన్సిలర్‌లు దేమే యాదగిరి, చిలుక గంగాధర్, కో ఆప్షన్ సభ్యులు ఐరేని బాలుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, చింతల రాములు, కన్నాపురం కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో ఆమె బతుకమ్మ ఆడారు.

బిఆర్ఎస్‌కు రాం రాం బిజెపిలో చేరిక

మిరుదొడ్డి, అక్టోబర్ 19, ప్రభాతవార్త : భూంపల్లి అక్బర్‌పేట మండల పరిధి లోని రుద్రారం గ్రామ ముదిరాజ్ సంఘం పెద్దలు బిఆర్ఎస్‌కు మూకు మ్మడిగా రాజీనామాలు చేసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ ముదిరాజ్ సంఘం ఉమ్మడి అధ్యక్షులు బోయిని రామస్వామి, రుద్రారం ముదిరాజ్ సంఘం ఉమ్మడి సంఘం ఉపాధ్యక్షులు దీంపల్లి కనకయ్య, పిట్ల బాలరాజు,శేరి సత్త య్యలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేసి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో గురువారం బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాషాయపు కండు వాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఎమ్మెల్యే రఘునందన్ రావుతోనే రుద్రారం గ్రామ అభివృద్ధి చెందిందని తెలిపారు. బిఆర్ఎస్‌కు రెండు మార్లు అవకాశం ఇచ్చిన లాభం లేదన్నారు.

బిజెపి తీర్థం పుచ్చుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న కాట సుధ

దుర్గా మాతను దర్శించుకుంటున్న కాట సుధ

అమీన్‌పూర్, అక్టోబర్19 ప్రభాతవార్త: దేవి నవరాత్రుల సందర్భంగా అమీన్‌పూర్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధ శ్రీనివాస్‌గౌడ్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి కృప కటాక్షం ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి, కౌన్సిలర్ పద్మావతి గోపి, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్, ప్రసాద్‌రావు, పాండురంగారావు, గోపి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పండుగలను అందరు సంతోషంగా జరుపుకోవాలి

కొండపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త ఇతరులకు సహాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ అన్నారు. గురువారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో దాదాపు 100 మందికి బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని కొత్త బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సంపాధించిన దాంట్లో కొంత ఇతరుకు సహాయం చేయాలని ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం కొంత మందికి పండుగ సందర్భంగా బట్టలు పంపిణీ చేస్తున్నమని తెలిపారు. పండుగలకు అందరు కొత్త బట్టలు వేసుకొని సంతోషంగా పండుగలను జరుపుకోవాలని కోరారు.

సీఎం కేసీఆర్ సమావేశానికి హాజరు కావాలి

కొండపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 20న నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ తెలిపారు. సమావేశం తూం కుంట పరిధిలోని అంతాయపల్లి ఎస్ఎన్ఆర్ పుష్ప పంక్షన్ హాల్ (దొంగల మైసమ్మ నుండి కీసరకు వెళ్లే రోడ్డులోని) ఉదయం 9.30 గంటలకు సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి కొండపాక మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఎన్నికల సందర ్భంగా తీసుకోవాల్సిన చర్యలు కేసీఆర్ నాయకులకు దిశా నిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

అమ్మ వారికి ఘనంగా చండీ హోమం

చండీహోమంలో పాల్గొన్న కాలేరు వెంకటేష్

నల్లకుంటలో ఎమ్మెల్యే కాలేరు పాదయాత్ర

హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త: నల్లకుంట డివిజన్‌లోని సత్యా నగర్, రత్నానగర్, శివానందనగర్‌లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గురువారం సాయంత్రం పాదయాత్ర నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి పాదయాత్రగా వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి ఎన్నడూ చూడలేదని ప్రజలు చెప్పారు. మళ్ళీ మీరే ఎమ్మెల్యేగా ఎన్నిక కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో అంబర్‌పేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మేజార్టితో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చండీ హోమంలో పాల్గొన్న కాలేరు

నల్లకుంట డివిజన్‌లోని స్ట్రీట్ నెంబరు 13లో స్థానిక ప్రజల ఆధ్వర్యం లో నిర్వహించబడిన చండీహోమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గురు వారం పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం కాలేరు మాట్లాడుతూ దుర్గామాతకు ఉన్న మరోపేరు చండీదేవి అని, నవరాత్రుల లో దుర్గాదేవిని ప్రసన్నం చేసుకోవడానికి మంచి ఆరోగ్యం, సంతోషకరమైన జీవితాన్ని ఆస్వాదించడానికి చండీ హోమం అపార శక్తిని కలిగిస్తుందని చెప్పారు. ఇంతటి శుభ కార్యం నిర్వహించిన నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ఆనంతచారి, కాలనీ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేత

ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి బొకె అందచేస్తున్న గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్

బేగంబజార్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్‌ను ప్రగతి భవన్ లో గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ యువ నాయకులు గడ్డం ఆశీష్ కుమార్‌యాదవ్ కలిశారు. ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న సందర్భంగా గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ కలిసి బొకె అందచేశారు. గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి టిక్కెట్ కేటాయించాలని విన్నవించినట్లు తెలిపారు.

కూకట్‌పల్లిలో కొనసాగుతున్న బిజెపి పాదయాత్ర

పాదయాత్రలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఫతేనగర్ డివిజన్ పరిధి లోని లాల్‌బహదూర్ శాస్త్రీ నగర్ నుండి ప్రారంభమైన ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర 66వ రోజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేవిధంగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. 65రోజుల నుండి పాదయాత్ర చేస్తున్నామని, అనేక సమస్యలు గుర్తించామని, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కృష్ణారావు నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలే సారని ఆరోపించారు. ఫతేనగర్ డివిజన్‌లో ఒక్క ప్రభుత్వ పాఠశాల లేకపోవడం విచారకమం అన్నారు. ఈసారి బిజెపి పార్టీకి అవకాశంఇస్తే అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు మహిళా నేత గుడ్‌బై.. కాంగ్రెస్‌లో చేరిక...



విజయారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వేంకటేశ్వరనగర్ డివిజన్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జెట్టి భారతి ఆ పార్టీకి గురువారం గుడ్‌బైచెప్పారు. ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పోరేటర్ పి.విజయా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారితో పాటు మహిళా గ్రూప్ నాయకురాలు భాగ్య కూడా పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమ్రావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌ను కలిసిన కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని ఆక్జిన్ పార్క్‌లో వాకర్స్‌ని గురువారం మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ కలిసి, ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతిచ్చి తనను గెలిపించాలని వాకర్స్‌ను కోరారు. ప్రచారం చేస్తున్న సమయంలో పలువురు వాకర్స్, సీనియర్ సిటీజన్స్, మహిళలు శ్రీశైలంగౌడ్‌తో గతంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే బాగుండే, ఈ బిఆర్ఎస్ పార్టీ పాలనలో మాకు ఒరిగిందేమిలేదని, ఈ సారి మీరు గెలిస్తేనే మా సమస్యలు పరిష్కారం అవుతాయని, కుత్బుల్లాపూర్ అభివృద్ధి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పలువురు మహిళలు, సీనియర్ సిటీజన్స్, యువకులు పాల్గొన్నారు.

వాకర్స్‌తో మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

అన్నివర్గాల ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రభుత్వం గౌరవిస్తుంది

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త

అన్నివర్గాల ప్రజల సంస్కృతి, సాంప్రదాయా లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని మంత్రి తల సాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం రాత్రి అమీర్‌పేట డివిజన్ పాటేదార్ భవన్‌లో గుజరాత్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాండియా వేడుకల్లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ఇండియాగా పిలవబడే హైదరా బాద్ నగరంలో వివిధ భాషలు, వివిధ రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది స్థిరపడ్డారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో అన్ని పండుగలు, ఉత్సవా లను ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకుంటు న్నారని చెప్పారు. సంస్కృతి, సాంప్రదాయాల పరి రక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తున్న విషయాన్ని

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

గుర్తు చేశారు. అదేవిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రం లో జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్ర మాలు కొనసాగడానికి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, అమీర్‌పేట మార్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రాజ్ పురోహిత్, గుజరాతి సమాజ్ ప్రతినిధులు హన్స్‌రాజ్ పటేల్, చైన్‌సింగ్, మోహన్ పటేల్, గులాబ్‌సింగ్, జయరామ్ పటేల్, కరమ్ సిబాయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం జరుపుతున్న బీజేపీ నేత రామకృష్ణ

కంటోన్మెంట్‌లో బిజెపి విజయం తథ్యం

కంటోన్మెంట్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలిచే మొట్టమొదటి నియోజకవర్గం కంటోన్మెంట్ అని నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. గురువారం 5వ వార్డు నల్లపోచమ్మ దేవాల యం, దుర్గయ్య గార్డెన్స్, మహాత్మగాంధీ నగర్ పరిధిలో పాదయాత్ర జరి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్న సంవత్సరాలుగా బీఆర్ఎస్ కంటోన్మెంట్‌లో వ్యవహరించిన తీరు, నిర్లక్ష్యంతో పాటు కేంద్ర ప్రభుత్వం జరిపిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఏలాంటి అభివృద్ధి జరుపని బీఆర్ఎస్‌కు ఓట్లు వేయాలో తెలపాలని అధికార పార్టీ నేతలు తెలపాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎవరికి టికెట్ కేటాయించినా కలిసికట్టుగా ఉండి అభ్యర్థిని గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేకానందను గెలిపించుకుంటాం



ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతు తెలుపుతున్న ప్రజలు

జీడిమెట్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త : 129 గాజులరామారం డివిజన్ శ్రీ కృష్ణనగర్, భవాని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ని డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అడిగిన వెంటనే తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధికి సహకరిస్తూ, సంక్షేమ పథకాలను బస్తీ వాసులకు అందరికి అందంచడానికి కృషి చేస్తున్నందుకు గాను ఎన్నికల్లో బస్తీ వాసులు అందరూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కలిసికట్టుగా పనిచేసి ముచ్చటగా మూడవసారి అత్యధిక భారీ మెజార్టితో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని, బస్తి అభివృద్ధిని కొనసాగించుకుంటామని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఎచ్ఏఎల్ బషీరుద్దీన్, సింహాద్రి, శ్రీనివాస్, మాణిక్యం, శీలాదేవి, లతాదేవి, సంధ్య, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాత్యాయనిదేవి అలంకారంలో అమ్మవారు

చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలో నేతాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారు కాత్యాయనిదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్మబంధు, కల్యానందపీఠం పీఠాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయినాథశర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా టిడిపి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు పి.సాయిబాబా హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, నిర్వాహకులు పలుస బాల్‌రాజ్‌గౌడ్, కందూరి కృష్ణ, వందన రాజగోపాల్, వికాస్‌చంద్‌జైన్, వలభ్ జైన్, పి.హరీష్‌గుప్త, అనీల్‌కుమార్, శరత్‌గుప్త, డి.చంద్రమోహన్‌గౌడ్, ఉదయ్‌కుమార్ గుప్త, నాగరాజు, పి.శివకృష్ణ, పి.చందర్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంటపాన్ని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా శుక్రవారం అమ్మవారు మూలానక్షత్రం సందర్భంగా సరస్వతీదేవి అలంకారంతో దర్శనమిస్తారు.

బాగ్‌లింగంపల్లి సాయిబాబా ఆలయంలో అన్నదానం

చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడిసాయి బాబా ఆలయంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ ట్రైబ్యునల్ సభ్య రాలు డాక్టర్ కిరణ్మయి ఆధ్వర్యంలో గురువారం పెద్దఎత్తున అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపక ప్రధాన కార్య దర్శి ధర్మరాజ్‌గౌడ్, వ్యవస్థాపక వైస్‌చైర్మన్ పెదోళ్ళ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజలంతరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకోవడం జరిగిందని డాక్టర్ కిరణ్మయి అన్నారు. లోకకళ్యాణార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరు భక్తిభావంతో ఉంటే ఆ ప్రాంతమంతా ఎంతో ఆరోగ్యంగా పరిఢవిల్లుతుందన్నారు.

కాంగ్రెస్, టిడిపి నుండి బిఆర్ఎస్‌లోకి...

పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మాధవరం

జీడిమెట్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త : 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి లోని సుభాష్‌నగర్ లాస్టుబస్సు స్టాప్ వద్ద జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమం లో సుభాష్‌నగర్‌కు చెందిన టిడిపి మాజీ మున్సిపల్ అధ్యక్షుడు, గత కార్పొ రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన సీనియర్ నాయకుడు బలరాం రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సతీష్‌గౌడ్, టిడిపి డివిజన్ ప్రధాన కార్యదర్శి దుర్గరావు తమ అనురచులతో కలిసి ఎమ్మెల్యే కెపి వివేకా నంద్ సమక్షంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వివేకానంద్‌తోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పోలె శ్రీకాంత్, మన్నే రాజు, బొబ్బా రంగరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, అడపా శేషు, సారిపల్లి పద్మజ, మాధవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సత్యమూర్తి, లాల్‌రాజ్, బాలకుమార్, అమర్‌నాథ్‌రెడ్డి, నాగ ప్రసాద్, నారాయణ, మురళిరాజు, నాగేశ్వరరావు, కృష్ణ, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌రెడ్డి

సీనియర్ల మద్దతు కోరిన ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ బిఆర్ఎస్ పార్టీ పలు సీనియర్ నేతలను కలిసి మద్దతు తెలపాలని అభ్యర్థించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా రామ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డితో రామ్‌నగర్‌లోని సిరిగిరి శ్యామ్ నివాసంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఇరువురు కలిశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, రామ్‌నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు రావులపాటి మోజెస్, మాజీ అధ్యక్షుడు రేషం మల్లేష్, నేతలు కల్వ గోపి, ముదిగొండ మురళీ, కార్తీక్‌యాదవ్, సిద్దిక్, సాయియాదవ్, అజ్జు, సాయి, రోహిత్‌కుమార్, నేతా శ్రీనివాస్,బిక్షపతి యాదవ్, బుజ్జి వెంకటేశ్వరరావు, బాలరాజ్‌గౌడ్, బి.రమేశ్, శివ, సర్వర్, వీరస్వామి, కొండమడుగు మధు, శంకర్ మూదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్, సాలమ్మ, అరుణ్, అమిత్, వెంకటేశ్, అనూరాధ, సబిత, తిరుమల, రేఖ, అనూరాధ, శ్రావణ్‌కుమార్, రజనీకాంత్, మనోజ్, డేవిడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, ఇయాజ్, గౌస్‌పాషా, మునీర్,పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ గెలుపు తనవంతు కృషి చేస్తానని, తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారందరు ముఠాగోపాల్ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలిపిస్తాయని, ప్రభుత్వ కార్యక్రమాలను పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ఓట్లు అడగాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ కోరారు.

బిజెపి టికెట్ ఉద్యమకారుడు రామిరెడ్డికి ఇవ్వాలి

ప్రసంగిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ప్రతినిధులు

చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త: ముషీరాబాద్ బిజెపి టికెట్‌ను ఉద్యమకారుడైన ప్రఫుల్‌రాంరెడ్డికి ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు ఆ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. 1996 నుంచి తెలంగాణ ఉద్యమంలో ఉంటూ ముషీరాబాద్‌లో ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసిపడటానికి కారణమైన రాంరెడ్డికి టికెట్ ఇచ్చి ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. చిక్కడపల్లిలోని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ కోకన్వీనర్ పాతదొడ్డి తుల్జారెడ్డి, వైస్‌చైర్మన్ బింగి రాములు, తెలంగాణ బీసీ వికాససమితి రాష్ట్ర అధ్యక్షుడు బాసెట్టి నర్సింగ రావు, ప్రఫుల్‌రాంరెడ్డి, ఉద్యమకారుడు ఎస్.యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబపాలనగా మారిపోవడంతో బిఆర్ఎస్ నుంచి వెళ్లిపోయి 4 సంవత్సరాలుగా బిజెపిలో ఉంటూనే ఎప్పటి నుంచో నిర్వహిస్తున్న టిపిఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారన్నారు. అన్ని ప్రధాన పార్టీలు రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ కారులకు 10శాతం టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల మాదిరిగా ఉద్యమకారుల పాత్ర కూడా తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో ఉందన్నారు. తెలంగాణలో కుటుంబపాలనతో ప్రజలు సతమతమవుతున్నా రని, ఉద్యమకారులు అనేక మంది ఉన్నారని, వారికి ఎలాంటి పదవులు దక్కలేదన్నారు.

అమ్మవారి మండపం వద్ద అన్నదానం...

చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త: గాంధీనగర్ వైజంక్షన్ వద్ద జై షేరా వళి వెల్ఫేర్ అసోసియేషన్ అధినేత, న్యాయవాది ఇ.సాయి ఆధ్వర్యంలో శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, నేతలు ముచ్చకుర్తి ప్రభాకర్, మారిశెట్టి నర్సింగరావు, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి నేత చెర్ల గోపాల్‌రెడ్డి, జయేంద్రబాబు, అసోసియేషన్ సభ్యులు దయానంద్, సోనులాల్, ఆనంద్, శేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి మంటపాల వద్ద భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి సంప్రదాయమన్నారు.

చంద్రబాబునాయుడి అరెస్టును ఖండిద్దాం

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా

ధర్నాచౌక్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అరెస్ట్‌ను యావత్ తెలుగు ప్రజలు తీవ్రం గా ఖండించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా పిలుపునిచ్చారు. గురువారం ఇటీవల చంద్రబాబు నాయుడికి మద్దతుగా రఘునాథపల్లి నుండి రాజమండ్రి వరకు 450 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేసిన తెలంగాణా రాష్ట్ర సాంస్కృతిక కమిటీ నాయకులు లోయర్‌ట్యాంక్ బండ్‌లోని టీడీపీ కార్యాలయానికి వచ్చి సాయిబాబాను కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆయన శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కమిటీ నాయకులు ఎన్.కే.రాజు, నవీన్ కుమార్, జస్వంత్, భాస్కర్, నర్సిరెడ్డి, టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నల్లెల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు: చంద్రబాబునాయుడు త్వరలో విడుదల కావాలని, ఆయన ఆరోగ్యంగా మళ్లీ త్వరలో ప్రజాసేవకై రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని కోరుతూ టీడీపీ సికింద్రాబాద్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా, నాయకులు చంద్రమోహన్‌గౌడ్, యాదగిరి పాల్గొన్నారు.

సైకిల్ యాత్ర చేసిన నాయకులను అభినందిస్తున్న సాయిబాబా

సాంబయ్య వడ్డెరకు బి-ఫారం అందజేస్తున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

దళితుడిని సిఎంగా చేయడమే డిబిపి లక్ష్యం

వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో దళితుడ్ని ముఖ్య మంత్రి చేయడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ చెప్పారు. గురువారం హిమా యత్‌నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అలేరు అసెంబ్లీ నియోజక వర్గం అభ్యర్థి పల్లవి సాంబయ్య వడ్డెరకు తొలి బి-ఫారంను అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో బిఆర్ఎస్‌తోపాటు బిజెపి, కాంగ్రెస్ వంటి దోపిడీ పార్టీలు ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టి సామాజిక వర్గాలకు అత్యంత ప్రమాదకరమన్నారు. తెలంగాణలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ సమతా రాజ్యస్థాపనే ప్రధాన లక్ష్యంతో ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. సామాజిక న్యాయ సాధన కోసం రానున్న ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి అదరించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మనువాద పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించకపోతే దళిత బహుజన జాతులకు భవిష్యత్తు లేదని, బానిసత్వం తప్పదని చెప్పారు. సమావేశంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్‌కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి దేవునూరి శ్రీనివాస్, సుబ్బారావు, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రామాయణ్‌మేళా

గోషామహల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: నాంపల్లి ఎగ్జిబిషన్‌లో శంకర్‌జీ మెమోరియల్ స్కూల్‌లో రామాయణ్ మేళా కార్యక్రమంలో భాగం గా కవి సమ్మేనం కార్యక్రమాన్ని జరిగింది. ఈ సందర్భంగా పలువురు కవులు పాల్గొన్ని రామాయణంపై కవితలు చదవి వినిపించారు. మేళా చీఫ్ కన్వీనర్ గోవిందర్‌రాఠి మేళా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా దండియా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దండియా ఉత్సవాలు ఈనెల 22వ తేది వరకు కొనసాగుతాయన్నారు. ఈ కార్య క్రమంలో గిరిధర్‌డాగా, మనోజ్‌జైస్వాల్, రూబిమిశ్రా, నందగోపాల్, సుమిత్‌రాఠి తదితరులు పాల్గొన్నారు. కాగా కవులు వేణుగోపాల్, రామకృష్ణపాండేలను శాలువ కప్పి సన్మానించారు.

ఘనంగా బతుకమ్మ పండుగ

అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: రాష్ట్రంలో బతుకమ్మ పండుగను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు.ఎల్ఐసి కాలనీ కమ్యూనిటిహాల్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్ చార్జ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ రా ష్ట్రంలో ఆడుపడుచులు బతుకమ్మను వైభవంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో మహిళలు,యువతులు పాల్గొన్నారు.

భీమ్‌నగర్‌లో బతుకమ్మ వేడుకలు

ఘనంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

తాళ్లపల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న గ్రామస్థులు

షాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు షాబాద్ మండలంలోని షాబాద్, కుమ్మరిగూడ, మల్లారెడ్డిగూడ, హైతాబాద్, తాళ్లపల్లి, సర్దార్‌నగర్, కేశవగూడ గ్రామాల్లో గురువారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.అమ్మవారి మండపాలు విద్యుత్ కాంతులతో అలంకరించారు. 5వ రోజు శ్రీలలితాదేవిగా దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లోగ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నీళ్ళపల్లిలో తపాలా శాఖ ప్రారంభం

- నీళ్ళపల్లి బిపియంగా సావిత్రి

బషీరాబాద్,అక్టోబర్ 19,ప్రభాతవార్త:
బషీరాబాద్ మండలానికి మారుమూల గ్రామమైన నీళ్ళపల్లి లో గురువారం తపాలా శాఖను స్థానిక సర్పంచ్ సువర్ణ ముకుందు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇంత మారుమూల గ్రామంలో తపాలా శాఖను ఏర్పాటు చేయటం మీ అదృష్టం ఇదంత మహేందర్ కృషి అని అన్నారు.తపాలా శాఖలో వచ్చిన నూతన పథకాల గురించి ప్రజలకు వివరించారు.నీళ్ళపల్లి చుట్టు పక్కన గ్రామస్థులు ఇక్కడ తపాలా సేవలు పొందవచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొవచ్చిన పలు పథకాల గురించి వివరించారు.మరిన్ని వివరాలకు ఇక ముందు మహేందర్‌తో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు తాండూర్ సబ్ డివిజన్ ఆఫిస్ అసిస్టెంట్ కృష్ణ చారి, బషీరాబాద్ ఎస్‌పియం పరమేశ్వర్,బిపియంలు విజయ్ కుమార్,రమేష్, చెన్నరెడ్డి, వెంకటయ్య,శిరీష,జలాల్ పూర్ సర్పంచ్ వసంతమ్మ వెంకటప్ప, గ్రామస్తులు,శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర ట్రస్టు సభ్యులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

బొంరాస్‌పేట్,అక్టోబర్19,ప్రభాతవార్త ః
కొడంగల్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో తిరుపతిరెడ్డి సమక్షంలో బొంరాస్‌పేట్ మండలం వడిచర్ల గ్రామాపరిధిలోని ఊరేనికి తాండ,ఎన్నేమీదితాండ చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలకు కండువాకప్పి కాంగ్రేస్‌పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది.మండల పరిధిలోని బుర్రితాండ గ్రామ పంచాయతీలో కాంగ్రేస్ పార్టీ తాలుక బ్లాకు అధ్యక్షులు జయకృష్ణ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్,నర్సింహానాయుడు,ఎచ్ఎం బాబా, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ గెలుపు అస్త్రాలు

-నర్సప్పగూడలో అన్నీతానై ప్రచారంలో కావలి కృష్ణ

నర్సప్పగూడలో కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న మహిళలు,కాంగ్రెస్ కార్యకర్తలు

నందిగామ అక్టోబర్19,ప్రభాతవార్త :
రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజల ముందుకు వచ్చిందని ,ఇవే పార్టీ గెలుపుకు అస్త్రాలుగా మారనున్నాయని నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ అన్నారు.గురువారం నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా వీర్లపల్లి అభిమానులు,కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ ఆరు పథకాలు గ్యారంటీ అని,ఈ పథకాలు ప్రజలకు భరోసానిచ్చేవిగా ఉన్నాయన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో అమలు చేయని సంక్షేమ పథకాలు,హామీలు,వాటి వలన ప్రజలకు, నిరుద్యోగులకు ,యువతకు జరిగిన నష్టన్ని వివరించారు.ఈ ప్రచారంలో మాజీ ఎంపిటిసి రవిందర్,కాంగ్రెస్ నాయకులు నీరటి సిద్దు,జగ్గ శేఖర్,కె.వెంకట్,కాట్న సురేందర్,అడ్వకేట్ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు,మహిళలు,పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పాలంలోని నీటి గుంతలో పడి మహిళ మృతి

తలకొండపల్లి అక్టోబర్19,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని ఫుల్‌సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధికి చెందిన పాట్లావత్ జ్యోతి (30) ప్రమాదవశాత్తు పొలంలో నీటి గుంతలో పడి మృతి చెందింది.అందుకు సంబంధించిన పోలీసుల వివరాల ప్రకారం....గురువారం ఉదయం ఫుల్ సింగ్ తండాకు చెందిన పాట్లావత్ జ్యోతి పొలంలోని నీటి గుంత వద్దకు బట్టలు ఉతకడానికి వెళ్లింది.అక్కడే ప్రమాదవశాత్తు ఆ గుంతలో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. జ్యోతి మృతి చెందాడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నేరయ్యారు.భర్త శంకర్ ఫిర్యాదు మేరకు తలకొండపల్లి ఎస్సై శ్రీను సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్ శ్రీను తెలిపారు.

బీఆర్ఎస్ మెనిఫెస్టోతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్.!

- అన్ని వర్గాల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి
- పట్టణంలో ప్రతి వార్డుకు రూ.1కోటి నిధులతో అభివృద్ధిపనులు
- మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తా .!
- ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త :
బీఆర్ఎస్ పార్టీ మెనీఫెస్టోతో ప్రతిపక్ష పార్టీల మైండ్ బ్లాక్ అయిపోయిందని, అన్ని వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ మెనీఫెస్టో ప్రకటించారని తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తాండూరు ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో రూ.1కోటి నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని గుర్తుచేశారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని తెలిపారు. తాండూరు ప్రజల ఆశీర్వాదంతోనే ఇంత అభివృద్ధి జరిగిందని.. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అన్నారు. గురువారం తాండూరు పట్టణ బీఆర్ఎస్ శంఖారావ సభ పెద్దెముల్ మండలం గోట్లపల్లి గ్రామ గేట్ సమీపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలకు అతీతంగా తాండూరు ప్టణంలో అన్ని వార్డులకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి వార్డుకు రూ.1కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. పట్టణంలోని వరద ముప్పు కాలనీలలో వరద నీరు నిలువ కుండా రూ. 16కోట్లతో మురుగు కాల్వలను నిర్మించడం జరిగిందని తెలిపారు. త్వరలో బైపాస్ రోడ్డు పనులు పూర్తి కానున్నట్లు వివరించారు. కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తాండూరు పట్టణ నడిబొడ్డున ఉన్న లారీ పార్కింగ్‌ను, వ్యవసాయ మార్కెట్‌ను అంతారం గ్రామ శివారులోకి తరలించడం జరిగిందని, కాలుష్యాన్ని వెదజల్లుతున్న పాలిషింగ్ యూనిట్లను కాలుష్య నివారణ కోసం ఏకంగా జిన్ గుర్తి దగ్గర పారిశ్రామిక వాడ కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. త్వరలో పాత తాండూరు రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభంకానున్నట్లు వివరించారు. పట్టణంలోని శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు ప్రజల ఆశీర్వాదంతో పాటు సీఎం కేసీఆర్ ఇస్తున్న కొండంత బలంతో గత ఐదేళ్లుగా తాండూరును అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. తాండూరు అభివృద్ధికి, సంక్షేమానికి కావలసిన నిధులకు కొరత లేకుండా సీఎం కేసీఆర్ చూస్తున్నారని తెలిపారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీల ఓర్వలేక పోతున్నాయని అన్నారు. మనందరం కుటుంబసభ్యులలా కలిసి ఆనందంగా ఉండటం వాళ్లకు నచ్చడం లేదన్నారు. మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదంతో తప్పకుండా 1లక్ష మెజార్టీతో మరో సారీ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని రోహిత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం రావు, శ్రీశైల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గద్దె వీణ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, ఫ్లోర్‌లీడర్ శోభారాణి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్లోళ్ల నర్సింలు, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌చారీ, పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మరొక్కసారి ప్రజాసేవచేసే భాగ్యం కల్పించాలి

- మండల స్థాయి బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి

పూడూరు మండలం మన్నెగూడలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

పూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :
మరొక్కసారి ప్రజాసేవచేసే భాగ్యం కల్పించాలని పరిగి ఎమ్మెల్యే,బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డి అభ్యర్థించారు.గురువారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ జేకే ఫంక్షన్‌హాలులో మండల స్థాయి క్యాకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమం తర్వాత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని వివరించారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలు రైతుబంధు,రైతుభీమా,24గంటల కరెంటు,దళిత బంధువంటి సంక్షేమ పథకాలను కూడా నెరవేర్చారన్నారు.గత 55 సంవత్సరాలు దేశాన్ని,రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వారంటీలేని గ్యారంటీ కార్డులను ప్రవేశ పెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.ఈ పథకాలను అసెంబ్లీ ఎన్నికల్లో కర్నాటకలో ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్కటికూడా నెరవేర్చలేక పోయిందని ఆరోపించారు.తాము మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసరా పించన్‌ను రూ.2వేల నుండి రూ.5వేలకు,రైతుబంధును రూ.16వేలకు పెంచుతామని, ఆరోగ్య భీమా,కెసిఆర్‌ధీమా పథకం ద్వారా రూ,5లక్షలు,ప్రతినెల రూ.4వందలకే వంట గ్యాస్‌ను అందజేస్తామని వివరించారు.అగ్రవర్ణాలవారికి ప్రతి మండలంలో గురుకులాలను ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అదికారంలోకివస్తే 5 సంవత్సరాలలో సంవత్సరానికో సిఎం మారుతారని ఎద్దేవచేశారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్, ఆసరాపించిన్, తదితర సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేశామని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో తనకు మళ్లీ ఓటువేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు కొప్పుల అనీల్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం,జడ్పీటీసి మేఘమాల ప్రభాకర్‌గుప్తా,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి,మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజేందర్‌రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి,సర్పంచులు వినోద్‌గౌడ్,బుయ్యన్న యాదవ్,రాజవర్ధన్‌రెడ్డి,పాపయ్య,ఉప సర్పంచ్ రాజేందర్,రాకంచెర్ల తిరుమలనాథ దేవస్థానం చైర్మన్ నర్సింహ్మ,మండల బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అజీం,శ్రీనివాస్‌గుప్తా,దేవనోనిగూడెం వెంకటయ్య,లక్కం సత్యనారాయణ, ఆదిల్, దయానంద్‌గౌడ్,మాణిక్యంగౌడ్,అమీర్‌అలీ,వినయ్‌రెడ్డి,పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంచన్‌పల్లి,మీర్జాపూర్,తిర్మలాపూర్ తదితర గ్రామాలనుండి కాంగ్రెస్‌పార్టీకి చెందిన కార్యకర్తలు భారీసంఖ్యలో బిఆర్ఎస్‌పార్టీలో చేరగా ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్,అక్టోబర్ 19ప్రభాతవార్త
బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు వెంకట్‌రావు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్‌రెడ్డి,మండల వర్కింగ్ ప్రసిడెంట్ కూర వెంకట్రాములు,కార్యవర్గ సభ్యులు వీరణ్ణ,బీసీ సెల్ మండల అధ్యక్షులు సత్యపాల్‌లు అన్నారు.గురువారం వారు కొడంగల్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడుతు కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.అభ్యర్థి పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.పార్టీలో చచేరికలకు తాము వ్యతిరేకం కాదని,ఎవరైనా పార్టీలోకి రావోచ్చని అన్నారు.బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని,గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఓ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుందన్నారు.డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో 6 గ్యారెంటీ పథకాలపై సంతకం చేయనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణా ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి ప్రజలు రుణపడి ఉండాలని,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్,అక్టోబర్ 19ప్రభాతవార్త
కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కొడంగల్,మద్దూదర్,కోస్గీ మండలాల పరిధిలోని ఊడిమేశ్వరం,ఇందనూర్,కస్తూర్‌పల్లి,చెన్వార్ తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.గురువారం స్థానిక టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌ల సమక్షంలో వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ అభివృద్ధి కేవలం రేవంత్‌రెడ్డితోనే సాధ్యమని, ప్రస్తుత ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీల పట్ల ప్రజలు ఆసక్తిని కనబరుస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మద్దూర్ మండలం చెన్వార్ గ్రామ సర్పంచ్ చెన్నప్ప,మద్దూర్ మండల పరిధిలోని 9 గ్రామాల ఉపసర్పంచ్‌లతో పాటు ఉడిమేశ్వరం, ఇందనూర్ గ్రామాల మాజీ సర్పంచ్‌లు హన్మిరెడ్డి,కుమ్మరి మొగులయ్య,మొగులప్ప,వార్డు సభ్యులు తదితరులున్నారు.

ఘనంగా పరమపూజ్య పాండురంగ శాస్త్రీ అఠవలె జన్మదినోత్సవం

షాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : శ్రీపరమపూజ్య పాండురంగ శాస్త్రీ అఠవలె (దాదాజీ)గారి జన్మదిన వేడుకలు గురువారం మండలంలోని బోనగిరిపల్లి, నాగర్‌గూడలో స్వాధ్యాయ కార్యకర్తలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా యువతీ, యువకులు నృత్యాలు, ఆటపాటలతో గ్రామాలు మార్మోగాయి. ప్రతి సంవత్సరం దాదాజీ గారి పుట్టినరోజును మనుష్యగౌరవ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈసందర్భంగా చింతానిక చదివి వినిపించారు. మానవునికి గౌరవం లభించిన రోజును మనుష్యగౌరవ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతల కలిగి ఉండాలని వక్తలు తెలిపారు.కార్యక్రమంలో షాబాద్ మండల స్వాధ్యాయ పరివార్ గ్రామస్థులు ఉన్నారు.

సేవా కార్యక్రమాల్లో హెచ్‌బిఎల్ ఉద్యోగులు

లాల్‌గడిమలక్‌పేట్‌లో సేవా కార్యక్రమంలో కుట్టుమిషన్లను పంపిణీ చేసిన హెచ్‌బిఎల్ ఉద్యోగుల దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త
హెచ్‌బిఎల్ ఉద్యోగులు సేవా సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్‌లో మహిళలకు కుట్టుశిక్షణ మిషన్లను వారు ఉచితంగ పంపిణీ చేశారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలోని అనాధ ఆశ్రమంలో అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అలియాబాద్, శామీర్‌పేట, తూంకుంట,లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల వారికి హెచ్‌బిఎల్ ఉద్యోగులు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా అక్టోబరు నెలలో ఆ ఉద్యోగులు దానోత్సవం పేరిట మహిళల సాధికారత కోసం కుట్టుమిషన్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం, మెడికల్ హెల్ప్స్, బాలకల విద్య కోసం ప్రోత్సాహకాలు సేవా కార్యక్రమాలను హెచ్‌బిఎల్ ఉద్యోగులు నిర్వహించారు. ఈ దానోత్సవంలో కంపెనీలోని ఉన్నత స్థాయి అధికారుల నుంచి చిరు ఉద్యోగుల వరకు సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హెచ్‌బిఎల్ యూనిట్ హెడ్ రాఘవేందర్‌రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు తెలిపారు. గురువారం ఆ కంపెనీ ఉద్యోగులు స్వయంగ మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ పరిధిలోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉన్నతాధికారులు రమణారెడ్డి, సిఎస్ఆర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, కామేశ్, పల్లపురాజు, లక్ష్మణ్‌కుమార్, మురళీమోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మీ వెంటే ఉంటాం...మీ వెంటే నడుస్తాం

-ఉద్యమ సూరీడు మంద కృష్ణను కలిసిన నేతలు

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణను కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు

నందిగామ అక్టోబర్19,ప్రభాతవార్త :
ఎస్సీ రిజర్వేషన్‌కు చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ అలంపూర్ నుండి మహాపాదయాత్ర చేస్తున్న ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకుడు,మాదిగల ఆశాజ్యోతి మంద కృష్ణ మాదిగను గురు వారం ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు బుర్రం రాంచెంద్రయ్య మాదిగ, షాద్‌నగర్ ఎమ్మార్పిఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ లు కలిసి మహాపాదయాత్రలో పాల్గొన్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా మహాపాదయాత్రలో అలసి పోయి బాలాపూర్‌లో కాసేపు విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యమ నేత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలి

తలకొండపల్లి అక్టోబర్19,ప్రభాతవార్త : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ భారీ మోజార్టీతో గెలిపించాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌లు కోరారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల,తుమ్మల కుంట తండాలో ఉప్పల వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్‌లు ఎన్నికలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు.కారు గుర్తుకు ఓటు వేసి జైపాల్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జడ్పి కో ఆప్షన్ సభ్యుడు మూజీబుర్ రహేమాన్, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహా,సర్పంచ్‌లు గోపాల్ నాయక్,రఘుపతి,లక్ష్మణ్ నాయక్,లలిత జ్యోతయ్య, ఎంపిటిసి లఖ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ వెం కటయ్య,జనార్ధన్ రెడ్డి,బాల కుమార్ గౌడ్,దేవుళ్ల నాయక్,జగన్ రెడ్డి, నాగోజీ,రమేష్ నాయక్,రాజు,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాచండి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

-కుటుంబ సభ్యులతో పూజలు చేసిన మాజీ సర్పంచ్

నందిగామలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఎదిరే వెంకటయ్య గౌడ్ కుటుంబ సభ్యులు

నందిగామ అక్టోబర్19,ప్రభాతవార్త :
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారు గురువారం 5వ రోజు మహాచండి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.నందిగామ మాజీ సర్పంచ్ ఎదిర వెంకటయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మహిళలు కుంకుమార్చనలు ,అభిషేకాలు నిర్వహించి దేవి శరన్న వరాత్రోత్సవాల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ వేడుకల్లో వేద పండితుడు వెంకట నర్సింహా శర్మ,ఎదిరే శ్రీకాంత్ గౌడ్,స్వాములు ఈట పాండు,మహిపాల్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,యాదయ్య, సురేష్ ముదిరాజ్‌లతో పాటు పూజల నిర్వాహకులు ఎదిరే శ్రీహరి గౌడ్,శ్రీధర్ గౌడ్,వరుణ్ చంద్ర గౌడ్,శ్రీ చరణ్ గౌడ్,శేఖర్ గౌడ్, అభ్యుత్ గౌడ్,కృతిక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి అక్టోబర్19,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెంది న జమ్ముల వెంకటయ్య అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.అదే విధంగా ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటిబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను సభ్యులు మెకురాల అశోక్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు..ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు,రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ సొప్పరి శ్రీను